# శ్రీ గాయత్రీ సుప్రభాతము



రచన :

భాషా ప్రవీణ

శ్రీ పాతూరి సీతారామాంజనేయులు

ఎమ్. ఏ. (తెలుగు ; సంస్కృతము)

ఓం నమః సవిత్రే.

# శ్రీ గాయత్రీ సుప్రభాతమ్

స్తుతి-వ్యాహృతి సంపుటిత షోడశోపచార పూజ-
మంగళాశీస్సు-గాయత్రీ మంత్రార్థము-సంధ్యావందన తత్త్వము
(తాత్పర్యముతో)

[illegible]

15-8-8


రచన :

భాషాప్రవీణ

శ్రీ పాతూరి సీతారామాంజనేయులు

ఎమ్. ఏ. (తెలు. సం.)

హైదరాబాదు

ప్రథమముద్రణము : 500 ప్రతులు
1975, అక్టోబరు.

ద్వితీయముద్రణము : 1000 ప్రతులు
1984, జూలై.

సర్వస్వామ్యములు : రచయితవి.

వెల : రు. 3-50

ప్రతులకు :

పి. సీతారామాంజనేయులు, M.A.
1-8-702/4/C,
నల్లకుంట,
హైదరాబాదు-500 044.

Published by P. Sitaramanjaneyulu, Hyderabad, on behalf of SRI LALITHA PRACHURANALU, Hyderabad and Printed at INTERNATIONAL ENTERPRISES, Gandinagar Hyderabad-380.

॥శ్రీః॥

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీమచ్ఛంకర భగవ
త్పాద ప్రతిష్ఠిత శ్రీకాఞ్చీ కామకోటిపీఠాధిప జగద్గురు
శ్రీమచ్చన్ద్రశేఖరేన్ద్రసరస్వతీ శ్రీపాదాదేశానుసారేణ
శ్రీమజ్జయేన్ద్రసరస్వతీ శ్రీపాదైః శ్రీపాలూరి
సీతారామాంజనేయ విషయే క్రియతే
నారాయణస్మృతిః

విష్ణుసహస్రనామ స్తోత్రమునకు శ్రీశంకర భగవత్పాద భాష్యాంధ్రానువాదము రచించి ముద్రించి మీరు మాకు సమర్పించిన గ్రంథమును తిలకించి ఆనందభరితులమైనాము. దీనితోపాటు మీరు స్వతంత్రముగా జెప్పిన శ్రీగాయత్రీ సుప్రభాత స్తవాదికముకూడ ఆకర్ణించినాము. విష్ణుసహస్రనామ స్తోత్రము నిత్యము నందరును పారాయణ చేయవలసిన గ్రంథము. కావుననే ఆది శంకర భగవత్పాదులు దానిపై భాష్యము ననుగ్రహించినారు. అందు విష్ణ్వాది నామములు కేవల బ్రహ్మపరములుగా వ్యాఖ్యానించియున్నారు. ఇతిహాస పురాణాదులలో పేర్కొనబడిన హరిహరాదినామములు కేవల బ్రహ్మార్థకములని వాని కద్వైతమందే తాత్పర్యమని నిరూపించుటకు దిక్ప్రదర్శనముగా విష్ణుసహస్రనామ భాష్యమును వారు రచించిరి. అట్టి గ్రంథమును సంస్కృతము రానట్టియు ప్రస్థానత్రయభాష్యమును విననట్టియు తెలుగువారికి అయా విషయములను సుగమము చేయు తలంపుతో మీరు చేసిన రచన లోకోపకారకము కాగలదు.

మఱియు గాయత్రీస్తవమునందు మీ కవితాధార సరళ మృదుపద భరితమైయున్నది. రెండురోజులలోనే మీకు వచ్చిన ఈ కవితాస్ఫురణ మీ భక్త్యావేశమునకు నిదర్శనమైయున్నది.

శ్రీగురుచరణులు మీ రచనలను స్వయముగ పరిశీలించి గాయత్రీ స్తవాదికమును గాయత్రీప్రతిపత్పుణ్య సమయమున పండిత సమక్షమున చదివించుటద్వారా చూపిన అనుగ్రహము విశిష్టమైనది.

లోకోపకారకమైన ఇట్టి సత్ప్రవృత్తియందు ఉన్న మీరు శ్రీ త్రిపుర సుందరీచంద్రమౌళీశ్వరదేవతా ప్రసాదపాత్రులై సర్వ శ్రేయస్సులను అందుదురు గాక ! యని ఆశాసించుచున్నాము.

రాక్షస సం. శ్రావణ బ. ౧ మీ
యాత్రాస్థానం : కలవై.

ఇతి నారాయణస్మృతయః

[illegible]

అయ్యా!

చాలా ఆలస్యమైనది. కారణాలు చాలాయున్నవి. మీ గాయత్రీ సుప్రభాతం యొక్క అట్టమీద మీపేరు లేదు. నేను ముదిగొండ వారు వ్రాశారనుకొన్నాను. అంత పండితుడు వ్రాసిన గ్రంథం నేను చదివే దేమిటి అని ముట్టుకోలేదు. ఇంతలో మీ పుస్తకం కనబడలేదు. మాయిల్లా చిన్న యిల్లు. ఇట్లా వచ్చే పుస్తకాలు వందలు. ఎక్కడ పెట్టవలెనో నాకు తెలియను. ఎట్లా పోతాయో నాకు తెలియదు. మీరు 11-12-75న వ్రాసిన కార్డు చూచిన తరువాత ఆ పుస్తకం వారిదికాదని తెలిసింది. చదువుదా మంటే ఆ పుస్తకం కనపడలేదు. చివరకు నిన్న ప్రొద్దున ఏదో మంచం క్రింద కనిపించింది. మరొక పుస్తకం పంపించమని వ్రాద్దామనుకుంటు న్నాను. ఇంతలో కనిపించింది. బతికాననుకున్నాను. వెంటనే చదివాను.

మీరు నన్ను ఆశీర్వచనం కోసం అడిగారు. మీ ఉత్తరం (పుస్త కం?) చూచిన తరువాత ఆశీర్వచనమివ్వట మేమిటనిపించింది. నా అభి ప్రాయం వ్రాస్తున్నా. మీది పుస్తకం కాదు. మేలిమిబంగారము. అక్కడ లక్ష్మణుడు, యిక్కడ ఆంజనేయుడు, వెనుక చిన్మయుండైన శ్రీరామ చంద్రుడు. అసలు గాయత్రి. ఆమెయే సీతయేమో! తల్లియొక్క స్వరూ పమంతా మీ గ్రంథంలో ఉన్నది. మీరు తెలుగు పండితులేమిటి? ఈ రోజుల్లో యింత పాండిత్యం ఎవడికి కావాలి? ఎంతమంది తెలుగు పండితు లకు 'ఓ' అంటే 'న' రాదు! కొంతమంది సంస్కృత పండితులకే రాదు. 'ధీప్రేరికాసి' అని మీరు వ్రాసితిరి. 'ప్రేరికా' అని ఔతుందని ఎంత మందికి తెలుసు? మీరు చక్కగా కష్టపడి చదువుకొన్నవారు. 'వ్రాత వాఘాం సవితైర్శ్రీ' అనటం కష్టం. ప్రౌఢమైన యొక కవితావాక్కు లేక

పోతే అనలేరు. శాస్త్రములో నున్న ఎన్నో యెన్నో రహస్యములను మీరు మీ పుస్తకములో క్రుక్కినారు. నేనుచాలా సంతోషించినాను

నేను తెలుఁగులో ఎందుకు వ్రాస్తున్నానంటే జ॰ద్గురువులు కంచి వారి ఆశీస్సు తెలుఁగులో వున్నది కనుక.

మీవంటి వారు కనీసమూరూరికి ఒక్కరొక్కరుంటే, మన ధర్మము చెడిపోదు. మన సంస్కృతాంధ్ర కవిత్వములు భ్రష్టము కావు. ఇది నా భావన.

మీ వయస్సు నాకు తెలియదు. తక్కినవేమీ తెలియవు. పరమేశ్వరుడు మనమొకరినొకరు చూచుకొను(నట్లు చేయు)ట వాని పథకంలో వున్నదో లేదో తెలియదు. చాలా సంతోషం.

ప్రేమతో,

(సం.) విశ్వనాథ సత్యనారాయణ

శ్రీ వేమూరి ఆంజనేయశర్మ ; M.A. ; Ph.D.
సంస్కృత శాఖాధ్యక్షులు,
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము,
తిరుపతి.

56, S.V.U. Teachers' Quarters,
Tirupati,
6.12.1975

క్షేమం

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీపాతూరి సీతారామాంజనేయులు గారికి నమస్కారములు,

సంప్రాప్తం మయకా భవత్ప్రహిత గాయత్రీ ప్రభాతాభిధమ్
స్తోత్రం సమ్యగవేక్షితం చ సరళం కావ్యార్థజాతం తతః
శేషాద్రీశ్వర సుప్రభాత కవనస్పర్ధి ప్రసాదోజ్జ్వలమ్
కర్తుః శ్రోతు రఘ ప్రమర్షణచణం దేవీదయాదోహనమ్.

మీరు నాకు వినిపించిన విష్ణు సహస్రనామ టీక గూడ ముద్రిత మైనట్లు శ్రీ శంకరాచార్యుల వారు అనుగ్రహించిన ఆశీర్వాదములో జూచితిని. చాల సంతోషము. ఇచ్చట అంతా క్షేమం. మీ కుటుంబ క్షేమం వ్రాసేది......

ఇంతే సంగతులు
మీ
(సం) వేమూరి ఆంజనేయశర్మ

ఓమ్

శ్రీ సద్గురుః శరణమ్

"బ్రహ్మ విద్యాలంకార"
"తర్క వేదాంత విశారద"
"మహోపాధ్యాయ"
"గురుకుల భారతీనిలయ సంస్థాపక"
ముదిగొండ వెంకటరామ శాస్త్రి,
త్రిలింగ మహావిద్యాపీఠం,
విజయవాడ-2.

మకాం :
త్రిలింగ మహావిద్యాపీఠం,
విజయవాడ-2.
నెం. 472/75 రు లేఖ,
తేది 20-11-1975.

బ్రహ్మశ్రీ భాషాప్రవీణ పాతూరి సీతారామాంజనేయులు M.A. గారికి అనేకాశీస్సులతో ము దిగొండ వెంక ట రామశాస్త్రి వ్రాయు అభి నందన పత్రము-

1. మహాశయా ! మీ 17వ తేదీ కార్డు నిన్న వచ్చినది-బుక్ పోస్టు నేడు వచ్చినది. మీరు కోరినట్లు బ్ర. మద్దులపల్లి మాణిక్యశాస్త్రిగారికి, బ్ర. విశ్వనాథ సత్యనారాయణశాస్త్రి గారికి మీరు పంపిన రెండు సుప్రభాత గ్రంథములను ఇప్పుడే పోస్టులో పంపితిని

2. మీ గాయత్రీ సుప్రభాత సందర్శనముతో కలిగిన నా యానం దము క్రింది శ్లోకరూపమున బహిర్గతమైనది.

శ్లో. విద్వన్మనోహర పదైస్సరసై స్సమస్త-
వేదార్థసార భరితై ర్జయతీహ నూనమ్ ।
పాతూరిజాత్మముదితం ద్రుతమాంజనేయాత్
గాయత్రి ! లోకవినుతే ! తవ సుప్రభాతమ్.

3. ఇతోధికముగ నిట్టి సద్గ్రంథ రచనానుకూల శక్తిని, నిఖిలాభ్యు దయనిశ్శ్రేయసములను శ్రీగాయత్రీమాత మీకనుగ్రహించుగాక.

ఇట్లు
యుష్మచ్ఛ్రేయోభిలాషి
(సం) ము॥ వెం॥ శాస్త్రి
20-11-75

# మఙ్గళాశీః

వ్యాహృతి త్రితయాభిన్నా మహో వ్యాహృ త్యభేద భాక్,
కార్య కారణ సద్రూపా గాయత్రీ పాతు మాం సదా.

1. వ్యవహార పథాతీతే! పరావాగాత్మికే! పరే!
యోగి చిత్తాంతరాలంబే! గాయత్రి! తవ మఙ్గళమ్.

2. పశ్యన్తీ నామ సంస్తుత్యే! లోకానుగ్రహ కారిణి!
సర్వలోక సమారాధ్యే! గాయత్రి! తవ మఙ్గళమ్.

3. మధ్యమా వాక్స్వరూపాఢ్యే! మనోమాత్రైక గోచరే!
దర్శయాత్మాన మస్మాకం గాయత్రి! తవ మఙ్గళమ్.

4. వైఖరీ వాక్స్వరూపా త్వం లోకవృత్తి ప్రయోజికా,
సర్వలోకైక సంపూజ్యే! గాయత్రి! తవ మఙ్గళమ్.

5. మన్త్రాత్మనా సమారాధ్యే! మనోవాచా మగోచరే!
తత్త్వజ్ఞ జ్ఞేయ రూపాఢ్యే! గాయత్రి! తవ మఙ్గళమ్.

6. త్రిపదే! త్రివృదాకారే! స్వరత్రితయ రూపిణి!
స్తువేఽహం భవతీం దేవి! గాయత్రి! తవ మఙ్గళమ్.

7. విశ్వావన సదోద్యుక్తే! భావనామాత్ర గోచరే!
విశ్వాత్మికే! వచోఽతీతే! గాయత్రి! తవ మఙ్గళమ్.

8. పరతత్త్వైకతాపన్నే! తైజసాత్మతయా శ్రుతే!
వరదాభీష్టఫలదే! గాయత్రి! తవ మఙ్గళమ్.

9. చిత్తవృత్తిత్రయాకారే! ఆనన్దైకాత్మతా గతే!
ద్వన్ద్వాతిగ జనజ్ఞేయే! గాయత్రి! తవ మఙ్గళమ్.